A1TV NEWS

APTEL 2023/16425

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 132 శనివారం డిసెంబర్ 02- 2023 పేజీలు 4. వేల :4 /

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న చంద్రబాబు.

ఆంధ్ర ప్రగతి తిరుపతి డిసెంబర్ 1:

తిరుమల శ్రీవారిని ఇవాళ ఉదయం టీడీపీ అధినేత చంద్రబాబు దంపతులు దర్శించుకున్నారు. ఆయనకు అర్చకులు వేద ఆశీర్వాచనం అందజేసి ప్రసాదం అందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..వేంకటేశ్వర స్వామి పాదాల చెంత పుట్టిన నేను.. అంచెలంచెలుగా ఏదుగుతూ వచ్చాను అని ఆయన పేర్కొన్నారు. 2003లో గరుడ సేవ రోజు 24 క్లైమర్ మైన్లతో దాడి జరిగినప్పుడు కూడా వేంకటేశ్వర స్వామే ప్రాణ భిక్ష పెట్టారు.. మొన్న కూడా నాకు కష్టం వచ్చినప్పుడు శ్రీవారిని ప్రార్దించాను.. అందుకు అనుగుణంగా ఆయన దర్శనం తరువాతే మిగిలిన కార్యక్రమాలను ప్రారంభిస్తాను అంటూ బాబు చెప్పుకొచ్చారు. నేను కష్టంలో ఉన్నప్పుడు ప్రపంచవ్యాప్తంగా వున్న ప్రజలందరు సంఘీభావం ప్రకటించారు.. 45 సంవత్సరాలుగా ప్రజా సేవలో వున్నారు.. నా సంకల్పం ప్రపంచ పఠంలో భారత దేశం.. భారత దేశంలో తెలుగు ప్రజలు అగ్రగామిగా వుండాలి అని కోరుకున్నాను.. భవిష్యత్ కార్యచరణను త్వరలోనే ప్రకటిస్తాను అని చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఇక, తిరుమలలో భక్తుల రద్దీ కొంత తక్కువగా కొనసాగుతుంది. క్యూ కాంప్లెక్స్‌లో 5 కంపార్ట్‌మెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. నిన్న (గురువారం) అర్ధరాత్రి వరకు 58,278 మంది



స్వామివారిని దర్శించుకోగా 17,220 మంది భక్తులు తలనీలాలు సమర్పించున్నారు. ఇక, స్వామివారికి కానుకల రూపంలో హుండీలో దాదాపు 3.53 కోట్ల రూపాయలు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనం కొనసాగుతుంది. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 4 గంటల్లో దర్శనం అవుతుంది. శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం కొనసాగుతుంది.



# శ్రీశైల మల్లన్న భక్తులకు శుభవార్త.

ఆంధ్ర ప్రగతి శ్రీశైలం డిసెంబర్ 1:

ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలం ఆలయం భక్తులకు శుభవార్త చెప్పింది.. తెల్లరేషన్ కార్డు ఉన్న భక్తులకు మాత్రమే ఇది వర్తింపజేయనున్నారు..తెల్లరేషన్ కార్డు ఉన్న భక్తులు నెలలో ఒకరోజు ఉచిత సామూహిక సేవలు ప్రవేశపెట్టింది శ్రీశైలం దేవస్థానం.అరుద్రోత్సవం సందర్భంగా తెల్లరేషన్ కార్డు భక్తులకు ఉచిత సామూహికసేవగా శ్రీస్వామిఅమ్మవారి కళ్యాణం నిర్వహించారు. చంద్రవతి కళ్యాణ మండపంలో శ్రీస్వామి అమ్మవారి కల్యాణానికి 250 మంది తెల్లరేషన్ కార్డు భక్తులు పాల్గొన్నారు. ఇక, కళ్యాణం అనంతరం భక్తులను శ్రీస్వామి అమ్మవారి దర్శనానికి అనుమతించారు దేవస్థానం అధికారులు.. కాగా, శ్రీశైలం క్షేత్రం నిత్యం భక్తులతో రద్దీగా ఉంటుంది.. కార్తీక మాసంలో పెద్ద సంఖ్యలో మల్లన్న దర్శనానికి తరలివస్తుంటారు భక్తులు.. ఇక, ఉగాది బ్రహ్మోత్సవాలు, శివరాత్రి బ్రహ్మోత్సవాల సమయంలో శ్రీశైలం భక్తులతో కిటకిటలాడుతుంటుంది. మొత్తంగా ఇప్పుడు తెల్ల రేషన్ కార్డు ఉన్న భక్తులకు శ్రీశైలం మల్లన్న ఆలయం అధికారులు శుభవార్త చెప్పారు.



# గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించడమేలక్ష్యం.

**- శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి**

ఆంధ్ర ప్రగతి విజయవాడ డిసెంబర్ 01:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యువత కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమ వివరాలను తెలియజేస్తూ క్రీడా శాఖ మంత్రి ఆర్కే రోజా, శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి 'ఆడుదాం ఆంధ్రా' ప్రోమో, బ్రోచర్ ను ఆవిష్కరించారు. శుక్రవారం విజయవాడలోని ఇందిరా గాంధి స్టేడియంలో శాప్ కార్యాలయంలో శుక్రవారం నాడు నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి రోజా మాట్లాడుతూ 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమ వివరాలను వెల్లడించారు. **మిగతాది 4లో...**

# తెలంగాణ ఎన్నికలను చంద్రబాబు అంతలా ప్రభావితం చేశాడా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 01:

తెలంగాణ ఎన్నికల ఫలితాలను చంద్రబాబు ప్రభావితం చేశారా? కాంగ్రెస్ గెలుపునకు ఆయనే కారణమయ్యారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది.దీనిపై అప్పుడే విశ్లేషణలు ప్రారంభమయ్యాయి. బీ ఆర్‌ఎస్ కు ఓటమి తప్పదు అని ఒక నిశ్చయానికి వచ్చిన విశ్లేషకులు అప్పుడే.. దానికి గల కారణాలు విశ్లేషిస్తున్నారు. కాంగ్రెస్ గెలుపునకు ఏ ఏ అంశాలు దారితీశాయో అన్న విషయమై పోస్టుమార్టం సైతం ప్రారంభమైంది.అయితే ప్రధానంగా చంద్రబాబు అరెస్టు, తదనంతర పరిణామాలే తెలంగాణలో బీఆర్‌ఎస్ ఓటమికి కారణమన్న అభిప్రాయం ప్రధానంగా వినిపిస్తోంది. అయితే చంద్రబాబు అంతలా ప్రభావితం చేయగలిగారా? అన్న ప్రశ్న సైతం ఉత్పన్నమవుతోంది. తెలంగాణలో దాదాపు 50 నియోజకవర్గాల్లో సెటిలర్స్ తో పాటు కమ్మ సామాజిక వర్గం ఓటర్లు ఉన్నారు. ప్రధానంగా గ్రేటర్ పరిధితో పాటు ఖమ్మం జిల్లాలో కమ్మ సామాజిక వర్గం ఓటర్లు అధికం. గెలుపోటములను నిర్దేశించే స్థాయిలో వారు ఉన్నారు. ఏపీలో చంద్రబాబు అక్రమ కేసులు అరెస్టు అయ్యారు. దానికి కారణం ఏపీ సీఎం జగన్. అందుకు సహకరించింది బిజెపి పెద్దలు. జగన్ కెసిఆర్ కు మిత్రుడు. దీంతో సహజంగానే బీఆర్‌ఎస్, బిజెపిలపై ప్రతికూల ప్రభావం చూపింది. కాంగ్రెస్ పార్టీకి లాభించింది.

చంద్రబాబు అరెస్టు తరువాత మంత్రి కేటీఆర్ వ్యవహార శైలి కూడా బీఆర్‌ఎస్ కు మైనస్ గా మారింది. చంద్రబాబు అరెస్ట్ తర్వాత ఒక ట్వీట్ చేశారు. అది జగన్ చర్యలను సమర్థించేలా ఉంది. అటు తరువాత చంద్రబాబు అరెస్టుపై హైదరాబాదులో నిరసన చేపెడితే.. దానిని కూడా నియంత్రించారు. ఇది తెలుగుదేశం అభిమానులతో పాటు సెటిలర్స్, కమ్మ సామాజిక వర్గం పై పెను ప్రభావం చూపాయని ప్రస్తుతం విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.పైగా ఎన్నికల్లో టిడిపి పోటీ చేయకుండా వ్యూహాత్మకంగా వ్యవహరించింది.

టిడిపి శ్రేణులు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపడానికి మరో కారణం రేవంత్ రెడ్డి. ఆయన సుదీర్ఘకాలం టిడిపిలో పనిచేశారు. చంద్రబాబు అనుంగ శిష్యుడు కూడా. పార్టీ నుంచి దూరమైనా తన మాతృ పార్టీకి మాత్రం ఏనాడూ దూషించలేదు. చంద్రబాబు



పై సైతం వ్యతిరేక వ్యాఖ్య చేయలేదు. అటువంటి వ్యక్తి సీఎం అయ్యే ఛాన్స్ ఉండడంతో.. టిడిపి క్యాడర్ అంతా వైసీపీ వైపు వెళ్ళింది. టిడిపి పోటీ చేస్తున్న మాదిరిగానే భావించి.. కాంగ్రెస్ విజయానికి కృషి చేశారు. అయితే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం వెనుక తెలుగుదేశంతో పాటు చంద్రబాబు ఉన్నారన్న విశ్లేషణ ఇప్పుడు అంతటా వినిపిస్తోంది.

# యుద్ధ వాతావరణన్ని తలపిస్తున్న నాగార్జునసాగర్ డ్యాం.

ఆంధ్ర ప్రగతి నల్గొండ జిల్లా డిసెంబర్01:



నాగార్జున సాగర్ డ్యామ్ వద్ద శుక్రవారం మరోసారి తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కృష్ణ నది జల పంపకాలపై ఏపీ, తెలంగాణ మధ్య మళ్లీ ఘర్షణ వాతావరణం నెలకొంది.డ్యామ్‌పై తమకు సమాన హక్కులు ఉన్నాయంటూ గురువారం రాత్రి ఏపీ పోలీసులు బలవంతంగా డ్యామ్ మీదకు చొచ్చుకెళ్లిన విషయం తెలిసిందే.డ్యామ్ 13వ గేటు దగ్గర ముళ్ల కంచె ఏర్పాటు చేయడంతో పాటు.. రైట్ కెనాల్ ద్వారా ఏపీకి నీటిని విడుదల చేశారు.దీంతో రెండు రాష్ట్రాల మధ్య మరోసారి ఉద్రిక్తత నెలకొంది.డ్యామ్‌కు ఇరువైపులా రెండు రాష్ట్రాల పోలీసులు భారీ సంఖ్యలో మోహరించారు. ప్రస్తుతం నాగార్జున సాగర్ డ్యామ్ వద్ద పరిస్థితి యుద్ధ వాతా వరణాన్ని తలపిస్తోంది.

కృష్ణ నీటి పంపకాల విషయం ఏపీ, తెలంగాణ మధ్య మరోసారి ఉద్రిక్తంగా మారడంతో కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు.సాగర్ నీటి వివాదంపై కేంద్రానికి లేఖ రాయాలని నిర్ణయించు కున్నారు.ఇరు రాష్ట్రాల మధ్య సాగర్ నీటి పంపకం విషయంలో మరోసారి వివాదం తలెత్తడంతో కృష్ణ రివర్ మేనేజ్మెంట్ బోర్డు కూడ జోక్యం చేసుకున్నది.

# కోడి కత్తి లాగే ఇది కూడా కొత్త రకం డ్రామా..!

ఆంధ్ర ప్రగతి కాకినాడ డిసెంబర్ 01:

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ సర్పవరం జంక్షన్ లో బహిరంగ సభలో లోకేశ్ మాట్లాడారు. సీఎం జగన్ పై నిప్పులు చెరిగారు. చంద్రబాబు ని చూసినా, పవన్ ని చూసినా జగన్ కు భయమేస్తోందన్నారు.చివరికి చెల్లిని చూసినా, ప్రజలను చూసినా జగన్ కి భయం కలుగుతోందన్నారు. అందుకే పరదాలు కట్టుకుని వస్తారని విమర్శించారు లోకేవ్. కనీసం ఒక్క ఆరోపణను కూడా ఈ ప్రభుత్వం నిరూపించలేకపోయిందన్నారు.

జగన్.. వారానికి 2రోజులు సెలవు తీసుకునే వారు..సైకో జగన్ పాదయాత్రలో వారానికి రెండు రోజులు సెలవు తీసుకునేవారని లోకేశ్ గుర్తు చేశారు. కానీ, యువగళం పాదయత్రకి బ్రేకులు లేవు, సెలవులు లేవు, పండగలు లేవన్నారు. **మిగతాది 4లో...**



# ఏసీబీ వలలో చిక్కిన అవినీతి వీఆర్వోలు.

ఆంధ్ర ప్రగతి చీమకుర్తి డిసెంబర్ 01:

చీమకుర్తి మండలంచంద్రపాడు ఇంచార్జి మరియు పల్లమల్లి గ్రామానికి చెందిన వీఆర్వో వీరనారాయణ మరియు చీమకుర్తి టౌన్ విఆర్ఓ సౌజన్యాలు చంద్ర పాడు గ్రామానికి చెందిన రైతు కు పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు నిమిత్తం 20000 లంచం డిమాండ్ చేసి తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.



# నలంద జూనియర్ కళాశాలను సీజ్ చేయాలి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 01:

నలంద జూనియర్ కళాశాలను సీజ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థులకు కళాశాల యాజమాన్యం శిరోమండనం చేయడం దుర్మార్గం.తాడేపల్లిలో ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ను కలిసి ఫిర్యాదు చేయనున్న జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్నలంద కళాశాల సీనియర్, జూనియర్ విద్యార్థుల ఘర్షణ చోటు చేసుకోవడంతో ఆ విద్యార్థులకు కళాశాల యజమాన్యం శిరోమండనం చేయడం దుర్మార్గమని, సమాజం తలాదించుకునేలా ప్రవర్తించిన కళాశాలను వెంటనే సీజ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ డిమాండ్ చేశారు.శుక్రవారం ఆయన కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి మీడియాతో మాట్లాడారు. నంద్యాల పట్టణంలోని స్థానిక నలంద కళాశాలలో సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది.ఇరు వర్గాలకు సర్దిచెప్పేందుకు వెళ్లిన ఓ విద్యార్థి పై కళాశాల యజమాన్యం కర్రతో కొట్టి దాడి చేయడమే కాకుండా చెయ్యి విరగొట్టి గాయపరిచాడు. ఘర్షణ పడిన మిగతా విద్యార్థులకు దండించడం కోసం వెంట్రుకలు ట్రిమ్ చేసి శిరోమండనం చేశారు. ఇది సభ్య సమాజం సిగ్గుపడేలా కళాశాల యాజమాన్యం వ్యవహరించారని మండిపడ్డారు. ఇదే కాకుండా ఆ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థుల పట్ల యాజమాన్యమే కాకుండా బోధన సిబ్బంది వారి వ్యవహార శైలి బాగోలేదని గతంలో కథనాలు వచ్చాయన్నారు. నరకయాతనతో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ప్రభుత్వ అధికారులను కోరారు. మరో మారు ఇలాంటి సంఘటనలు జరగకుండా యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి ఆ కళాశాల గుర్తింపును రద్దు చేసి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, మహిళ విభాగం అధ్యక్షురాలు ఇండ్ల ఉషారాణి, జిపిఎస్ కార్యదర్శి బాలనాయక్, శివుడు నాయక్, సహాయ కార్యదర్శి దేవేంద్ర నాయక్ సోషల్ మీడియా ఇన్చార్జి విక్రమ్ నాయక్ అంకారావు మరియు తదితరులు ఉన్నారు.

# ఏపీ మీడియా డెవలప్మెంట్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 01: టిడిపి అధికారంలోకి వస్తే స్వయం ప్రతిపత్తి కలిగిన ఆంధ్రప్రదేశ్ మీడియా డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, నంద్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ ఎన్ ఎం డి ఫారూఖ్ కు ఎపిజేయూ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాకుమాను వెంకట వేణు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఫిక్ ఎస్ఎం వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జర్నలిస్టులందరికీ ఉద్యోగ భద్రతగా వారి జీవన విధానానికి నూరు శాతం అభివృద్ధి చెందాలంటే సమగ్రమైన స్వయం ప్రతిపత్తి కలిగిన ఆంధ్రప్రదేశ్ మీడియా డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్. (ఏపిజెయు) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకుమాను వెంకట వేణు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఫిక్ ఎస్ఎం మరియు ఏపీజేయు నంద్యాలజిల్లా కార్యవర్గ సభ్యులు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, నంద్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ కు పార్టీ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ అంశాన్ని తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని కోరారు. రాష్ట్రంలో స్థానిక దిన, వార, పక్ష, మాస పత్రికలు, సిటీ కేబుల్, డిజిటల్ మీడియా



ఇవన్నీ స్వయం ప్రతిపత్తి ద్వారా అభివృద్ధి చెందుతున్న క్రమంలో వీటిలో పనిచేసే జర్నలిస్టులందరికీ ఉద్యోగ భద్రతగా వారి జీవన విధానానికి నూరు శాతం అభివృద్ధి చెందాలంటే సమగ్రమైన స్వయం ప్రతిపత్తి కలిగిన ఆంధ్రప్రదేశ్ మీడియా డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు ద్వారానే సాధ్యమన్నారు.అక్రిడిటేషన్లు, అడ్వర్టైజ్మెంట్లు, బీమా ఆరోగ్య రక్షణ, దాడుల నుంచి రక్షణ, పిల్లల విద్యా విధానం, ఉద్యోగ భద్రత, సొంత ఇంటి కల, చిన్న మధ్య తరగతి పిరియాడికల్స్, సిటీ కేబుల్ నెట్వర్క్ నిర్వహణలో కావలసిన మిషనరీ ఇతర పరికరాలకు సబ్సిడీలు లభించాలంటే తప్పకుండా స్వయం ప్రతిపత్తి కలిగిన ఆంధ్రప్రదేశ్ మీడియా డెవలప్మెంట్ కార్పొరేషన్కు అన్ని శాఖల సమన్వమయంతో ఏర్పాటు ద్వారా జర్నలిస్ట్స్ భవిష్యత్తుకు గ్యారెంటీ సాధ్యం కాగలదని తెలిపారు.వినతి పత్రంపై ఎన్ ఎం డి. ఫారుక్ గారు స్పందిస్తూ అంశాల వారీగా సమస్యలు వివరించిన యెడల వాటి పరిష్కారానికి మరియు అధిష్టానం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.
నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు తోమాల శ్రీకాంత్ రాజ్యం రాంభూపాల్ రెడ్డి మునగాల రమేష్ రెడ్డి సి పవన్ యాదవ్ జర్నలిస్ట్ సయ్యద్ ఖాదర్ వలీ ఎస్ డి సెవెన్ దాస్ రవి మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ డే.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 01:
శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం స్థానిక పరివర్తన లైఫ్ సెంటర్లో కార్యక్రమం నిర్వహించి ఎయిడ్స్ మీద వివిధ అంశాలపై మహిళా వైద్యులు అవగాహన కల్పించి అక్కడున్న వారికి అవసరమైన పోషకాహార విలువలు కలిగిన ఆహార పదార్థాలు,మందులు, దుస్తులు పంపిణీ చేయడం జరిగింది.
ఐఎంఏ నంద్యాల అధ్యక్షురాలు ,ఐఎంఏ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వసుధ, నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ కల్పన, కార్యదర్శి డాక్టర్ సరిత ల నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర పూర్వ అధ్యక్షుల ఫోరం చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఐఎంఏ మహిళా విభాగం సామాజిక బాధ్యతలో భాగంగా ఈరోజు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సహకారం అందజేయడం ప్రశంసనీయమని అన్నారు. డాక్టర్ వసుధ, నంద్యాల విభాగం అధ్యక్షురాలు డాక్టర్ కల్పన మాట్లాడుతూ వైద్య మహిళా విభాగం ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలను తరచు అవసరం



ఉన్న చోట నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల ఉపాధ్యక్షురాలు డాక్టర్ మాధవి, ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం పూర్వ అధ్యక్షురాలు డాక్టర్ నర్మదా,అకాడమీ ఆఫ్ మెడికల్ స్పెషాలిటీస్ నంద్యాల విభాగ అధ్యక్షురాలు డాక్టర్ హరిత , డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ పెసల సునీత,డాక్టర్ శిల్పా, డాక్టర్ శశి కిరణ్, డాక్టర్ జ్యోతి వాణి, డాక్టర్ సాయి హరీష,పరివర్తన లైవ్ సెంటర్ నిర్వాహకుడు అబ్రహం లింకన్ దంపతులు,అధిక సంఖ్యలో మహిళ వైద్యులు పాల్గొన్నారు.
డాక్టర్ కల్పన ,డాక్టర్ సరిత, డాక్టర్ నర్మదా,డాక్టర్ లక్ష్మీ సౌజన్య, డాక్టర్ ధనలక్ష్మి,డాక్టర్ సింధు,డాక్టర్ భాగ్య లక్ష్మి, డాక్టర్ క్రాంతి, డాక్టర్ కావ్య, డాక్టర్ శిరీష, డాక్టర్ అనూష ల సౌజన్యంతో ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు.

# ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా అవగాహన ర్యాలీ




శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో జిల్లా కలెక్టర్ శ్రీ పి అరుణ్ కుమార్ గారు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ అవగాహనతోనే హెచ్.ఐ.వి. నియంత్రణ సాధ్యపడుతుందని, ప్రతి ఒక్కరికి ముఖ్యంగా యువతకు హెచ్.ఐ.వి పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ దినం ర్యాలీ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రారంభమై సత్యమ్మ గుడి వద్ద మానవహారంతో ముగిసింది. హై స్కూళ్లు, కళాశాలలో విద్యార్థులకు హెచ్.ఐ.వి. పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు వక్తృత్వ, వ్యాసరచన వంటి పోటీలు నిర్వహించి వారిలో అవగాహన కల్పించేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహించారు





# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ డే సేవా కార్యక్రమం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 01 :
శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాలంటరీ హెల్త్ సర్వీసెస్ సొసైటీ నిర్వహణలో స్థానిక ఏ.ఆర్. టీ సెంటర్లో హెచ్ఐవి ఉన్న పదిమందికి,పది వేల రూపాయల విలువైన పోషకాహార కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఐఎంఏ రాష్ట్ర పూర్వ అధ్యక్షుల ఫోరం చైర్మన్ డాక్టర్ రవికృష్ణ, హెచ్ఐవి నోడల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్, లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పి.వి. సుధాకర్ రెడ్డి, సోమేశుల నాగరాజు,కోశాధికారి మామిళ్ల నాగరాజు, సొసైటీ నిర్వాహకులు అంజనమ్మ, సుబ్బయ్య, ఎ ఆర్ టి సెంటర్ నిర్వాహకులు చిన్న స్వామి రంగస్వామి రాముడు, లయన్స్ క్లబ్ సభ్యులు ఇమ్మడి రామకృష్ణుడు తాతిరెడ్డి భాస్కర్ రెడ్డి చంద్రశేఖర్,బవనాసి నాగ మహేష్,కసెట్టి చంద్రశేఖర్,చంద్రమోహన్,సుధాకర్ రెడ్డి,సోమేశ్వర నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మేము ఒప్పందాన్ని ఉల్లంఘించలేదు.

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 01:



మా ఏపి దగ్గర ఉన్న నీటిని మాత్రమే తీసుకున్నాం. మొత్తం నీటిలో 66% కృష్ణా నీరు ఏపీకి చెందుతుందని ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు తెలిపారు.నాగార్జున సాగర్ డ్యామ్ అంశంపై కొన్ని మీడియా సంస్థలు తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నాయి. మేము ఏ ఒప్పందాన్ని ఉల్లంఘించలేదు. కృష్ణా నీళ్లలో 66% ఆంధ్రప్రదేశ్కు, 34% తెలంగాణకు చెందుతాయి. మనకు చెందని ఒక్క నీటి చుక్క కూడా మనం వాడుకోలేదు. మేము మా స్వంత భూభాగంలో మా కెనాల్ ను తెరవడానికి ప్రయత్నించాము. ఈ నీరు న్యాయంగా మాది. వైసీపీ ప్రభుత్వం మన రాష్ట్ర రైతులకు, ప్రజల అవసరాలనిమిత్తం మన భాగమైన 66% నీటినే మన ఉపయోగించుకునేందుకు ప్రయత్నించిన విషయం అందరూ గమనించాలని కోరుతున్న.

# మహానందిలో ఎలుగుబంటి సంచారం.

**-భయాందోళనలో గ్రామస్తులు, భక్తులు.**

**-అటవీ శాఖ అధికారులు స్పందించరా.?**

ఆంధ్ర ప్రగతి మహానంది డిసెంబర్01:



మహానంది పుణ్యక్షేత్రం పరిసర ప్రాంతంలో గత కొంతకాలంగా ఎలుగుబంటి సంచరిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. శుక్రవారం ఉదయం గాజులపల్లె టోల్గేట్ సమీపంలోని అరటి తోటలో సంచరిస్తున్న ఎలుగుబంటి చూసి అక్కడి స్థానికులు ఎలుగుబంటిని గమనించిన కేకలు, ఈలలు వేయడంతో సమీపంలోని అడివి ప్రాంతంలోకి వెళ్లిపోయినట్లు తెలిపారు.అటవీశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.గత కొంత కాలంగా మహానందిలో ఎలుగుబంటి సంచారం చేస్తుందని, ఎవరికి ఏ ప్రాణ హాని జరగక ముందే అటవీ శాఖ అధికారులు స్పందించాలన్నారు. ఎలుగుబంటి సంచారంతో గ్రామస్తులు , భక్తులు భయాందోళనలకు గురి అవుతున్నామని తెలిపారు.అటవీశాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి ఎలుగుబంటిని బంధించి, తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మిగిలిపోములను పేదలకు పెంచాలి.


ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 01:




కోనేరు రంగారావు కమిటీ సిఫార్సుల మేరకు నంద్యాల జిల్లాలో ఉన్న మిగులు భూములను పేదలకు పెంచాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు డిమాండ్ చేశారు. నంద్యాల జిల్లాలో అధికార పార్టీ నాయకుల బినామీ పేర్లతో ఉన్న మిగులు భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకుని కోనేరు రంగారావు కమిటీ సిఫార్సుల మేరకు అర్హులైన నిరుపేదలకు భూములను పంచాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు సంజీవులు. డి శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

# రైతులు రబీలో వేసిన పంటలకు పంట నమోదు చేసుకోవాలి.

**-మండల వ్యవసాయ శాఖ అధికారి బి .నాగేశ్వర్ రెడ్డి.**



ఆంధ్ర ప్రగతి మహానంది డిసెంబర్ 01:
రైతులు రబీలో వేసిన పంటలకు రైతు భరోసా కేంద్రాల్లో ఈ పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి బి .నాగేశ్వర్ రెడ్డి తెలిపారు.శుక్రవారం మహానంది మండలం మసీదుపురం గ్రామంలో రబీలో వేసిన పంట నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో ఈ పంట నమోదు కార్యక్రమం ప్రారంభం అయిందని, రైతు భరోసా కేంద్రం సిబ్బంది ఈ ఎండా కారులో రైతులు వేసిన ప్రతి పంటను పొలమం దగ్గరకు వెళ్లి, ఎటువంటి తప్పులు లేకుండా ఈ పంట ఆప్ లో నమోదు చేయాలని సూచించారు.ప్రతి రైతు తాను వేసిన పంట వివరాలను సంబంధిత రైతు భరోసా కేంద్రంలోని వ్యవసాయ శాఖ సిబ్బందిని కలిసి పంట నమోదు చేయించుకోవాలని,రైతులు తమ పంటను ఆన్లైన్లో నమోదు చేసుకోవడం వల్ల, ప్రకృతి వైపరీత్యాల వలన పంట నష్టం జరిగినప్పుడు పెట్టుబడి రాయితీ పొందడానికి అర్హులు అవుతారని , అలాగే పంట బీమా పొందడానికి , రైతులు తాము పండించిన పంటను ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకోవడానికి , రైతు భరోసా మరియు సున్నా వడ్డీ రాయితీ వర్తించడానికి,తదితర ప్రభుత్వ పథకాల లబ్ధి పొందడానికి పంట నమోదు తప్పనిసరి అన్నారు. రైతులు ఈ క్రాప్ బుకింగ్ నమోదులో సహకరించాలని కోరారు.అనంతరం రైతులతో సమావేశమై ఈ రబీలో తెలుగు గంగ కాలువకు నీళ్లు వచ్చే అవకాశం లేదని, రైతు సోదరులు ఎటువంటి పరిస్థితులలో వరి నార్లు వేసుకోవద్దని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వి ఏ ఏ విష్ణువర్ధన్ రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పోలింగ్ విధుల నిర్లక్ష్యంపై బి ఎల్ ఓ సస్పెండ్.

### -ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణపై ప్రత్యేక దృష్టి.

### -జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 01:
జిల్లాలో ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణపై ప్రత్యేక దృష్టి సారించి క్లైమ్ లు క్లియర్ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు.

శుక్రవారం విజయవాడలోని ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి ముసాయిదా ఓటర్ల జాబితా సవరణలో భాగంగా... ముసాయిదా ప్రచురణ నుంచి నేటివరకు పెండింగ్ లో ఉన్న ఫారమ్‌లు, 18-19 యువ ఓటర్ల నమోదు, అనామిలిస్ పెండింగ్, ముసాయిదా జాబితాలో ఓట్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు, రాజకీయ పార్టీల ఫిర్యాదులు పెండింగ్, ఎపిక్ కార్డుల జనరేషన్ %డ% పంపిణీ, పీఎస్ఈలు, డీఎస్ఈలు, నోడల్ అధికారుల నియామకం, ఓటర్ల జాబితా పై మీడియా లో వచ్చిన అంశాలలో తీసుకున్న చర్యలు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, డిఆర్ఓ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణపై ప్రత్యేక దృష్టి సారించి ఇప్పటి వరకు పెండింగులో ఉన్న ఫారం-6,7,8 దరఖాస్తులు 15,610 పెండింగ్ లో వున్నాయని... స్వీకరించిన క్లైమ్ లన్నిటింటిని నాణ్యతతో త్వరితగతిన పరిష్కరించేందుకు నియోజకవర్గ ఎలక్ట్రోల్ అధికారులు, తాసిల్దారులకు తగు ఆదేశాలు జారీ చేశామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. ఇప్పటికే 173 మంది సెక్టోరల్, పోలీసు అధికారులను నియమించామన్నారు. నియోజకవర్గాల వారిగా వలనరబుల్ మ్యాపింగ్ చేసిన జాబితాలను పోలీస్ అధికారుల నుండి తెప్పించుకున్నామన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎపిక్ కార్డుల జనరేషన్ కు చర్యలు తీసుకుంటామని కమిషనర్ కు నివేదించారు. జిల్లాలో ముఖ్యంగా 18, 19 సంవత్సరాల యువ ఓటర్ల నమోదుపై దృష్టి పెట్టినట్లు తెలిపారు.

నంద్యాల నియోజకవర్గంలో 29వ పోలింగ్ కేంద్రంలో ఒకే ఇంటి నెంబర్ లో 73 మంది ఓట్లు ఉన్న కారణంగా సంబంధిత బిఎల్ఓ సరైన విచారణ జరుపకపోవడం... నిధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై సంబంధిత బిఎల్ఓ ను స్పెండ్ చేస్తున్నట్ల కలెక్టర్ తెలిపారు.

అంతకుముందు వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ల జాబితాను వందశాతం తప్పులు లేకుండా రూపొందించడానికి బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. ఇందుకు ఎన్నికల కమిషన్ జారీచేసిన మార్గదర్శకాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించిన సందర్భంగా ఫారం 9, 10, 11, 11ఏ ద్వారా కొత్త ఓటర్ల నమోదు, ముసాయిదా జాబితాలో చేర్పులు తొలగింపులు తీసుకున్న పరిష్కార వివరాలను రాజకీయ పార్టీలకు అందజేయాలన్నారు. డిసెంబర్ 2, 3 శని ఆదివారంలలో పోలింగ్ కేంద్రాలలో నిర్వహించే ప్రత్యేక శిబిరాలలో బిఎల్వోలు ఉదయం నుంచి సాయంత్రం వరకు తప్పనిసరిగా ఉండేలా కలెక్టర్లు పర్యవేక్షణ చేయాలన్నారు. డిసెంబర్ 9 లోపు పెండింగ్ దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించాలని సూచించారు. అనామిలీస్ ఓట్లు, పిఎస్ఈ, డిఎస్ఈ జనరేషన్ పక్కాగా చేయాలన్నారు. బల్క్ గా అందిన దరఖాస్తులపై కమిషన్ నిబంధనలను అనుసరించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి తగు పరిష్కారం చేయాలన్నారు. అర్హులైన ఒక్క ఓటర్ను కూడా తొలగించరాదని స్పష్టం చేశారు. చేర్పులు తొలగింపులు మృతులు సంబంధించి బిఎల్వోలు రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. నిరంతరం ఓటర్ల జాబితా స్వచీకరణ పనిలో నిమగ్నం కావాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నంద్యాల, ఆత్మకూరు, డోన్ ఆర్డీవోలు శ్రీనివాసులు, ఎం దాసు, వెంకటరెడ్డి, ఎన్నికల విభాగపు అధికారులు తదితరులు పాల్గొన్నారు



# చెంచు గిరిజనులకు పక్కాగృహాలు నిర్మించాలి.

### -జవహర్ నాయక్ గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు.

ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు డిసెంబర్ 01:
చెంచు గిరిజనులకు పక్కా గృహాలు నిర్మించాలని గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జవహర్ నాయక్ కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలను, అధికారులను కోరారు. శుక్రవారం నాడు ఆయన ఆత్మకూరు మండలంలోని,రుద్రకోడూరు చెంచుగూడెం గిరిజనులతో ఆయన మాట్లాడి,వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెంచుగిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కోట్ల రూపాయలు కేటాయిస్తుంది. కాని అధికారులు గిరిజనుల సమస్యలు గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి పరిష్కరించటంలో విఫలమయ్యారని, స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడచినా చెంచు గిరిజనులకు సరియైన పక్కా గృహాలు లేవని,కట్టెలు బాతి పైన పట్టాలు కప్పుకొని కాలం గడుపుతున్నారని, ప్రభుత్వాలు మారినా గిరిజనుల తలరాతలు ఏమాత్రం మారటం లేదని, రుద్రకోడూరు చెంచుగూడెంలో దాదాపు 40 కుటుంబాల చెంచు గిరిజనులు నివసిస్తున్నారని వారికి ప్రభుత్వం 30 సంవత్సరాల క్రితం పక్కాగృహాలు నిర్మించడం జరిగిందని,ఆ పక్కాగృహాలు నేడు శిథిలావస్థకు చేరాయని,అవి చెంచు గిరిజనులకు నివాసయోగ్యంగా లేవని, అధికారులు ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకొని పోయి చెంచు గిరిజనులకు పక్కా గృహాలు నిర్మించాలని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను మరియు అధికారులను ఆయన కోరారు.

# అయ్యలూరు గ్రామంలో పొలంబడి దినోత్సవం.

ఆంధ్ర ప్రగతి నంద్యాలలో డిసెంబర్ 01:



నంద్యాల మండలము అయ్యలురు గ్రామము నందు మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు ఆధ్వర్యంలో పోలంబడి క్షేత్ర దినోత్సవము నిర్వహించటం జరిగినది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ప్రసాద రావు మాట్లాడుతూ అయ్యలూరు గ్రామములో వరి పంటలో గత 14 వారముల నుండి పొలంబడి కార్యక్రమము నిర్వహించి ఎంపిక చేసిన పొలములో విత్తన శుద్ధి దగ్గర నుండి పంట కోత కోసేవరకు పాటించిన యాజమాన్య పద్ధతులు గురించి వివరించటం జరిగినది అలాగే పోలంబడి రైతులతో మాట్లాడుతూ సాధారణ వరి సాగుకు మరియు పోలంబడి ద్వారా సాగు చేసిన వరి పంటకు అయ్యే ఖర్చుల వివరాలను తెలిపి పొలంబడి ద్వారా పర్యావరణాన్ని, నేల సారవంతాన్ని కాపాడుతూ అధిక ఆదాయము పొందవచ్చునని తెలియజేశారు. ఈ పొలం బడి ద్వారా రైతులు పంటలకు మేలు చేసే కీటకాలను మరియు హాని చేసే కీటకాలను గుర్తించి అవసరం అయినప్పుడు మాత్రమే సస్యరక్షణ చర్యలు తీసుకునేలా మరియు పంటకు అయ్యే ఖర్చులను తగ్గించుకునే విధానము తెలుసుకునే విధముగా పొలంబడి కార్యక్రమము జరిగింది. అదేవిధముగా ప్రతి రైతు తమ కుటుంబ అవసరాల మేరకైనా పురుగు మందులు వాడకుండా వరి పంటను పండించుకోడం వలన వారి ఆరోగ్యం కాపాడుకోవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ముక్తార్ బాషా,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులు అనిల్ కుమార్ రెడ్డి, షర్మిల, మాధురి, పాలంబడి రైతులు మరియు అయ్యలురి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యార్థినీ, విద్యార్థులకు స్టీల్ ప్లేట్ల పంపిణీ.

### -ఇప్పటివరకు అవసరమున్న ప్రభుత్వ పాఠశాలలకు 2500 స్టీలు ప్లేట్లు పంపిణీ.

### -క్లబ్ అధ్యక్షులు దండే దస్తగిరి సేవలను కొనియాడుతున్న క్లబ్ సభ్యులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 01:
ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి సంబంధించి విద్యార్థినీ, విద్యార్థులకు స్టీల్ ప్లేట్ల పంపిణీ నిర్విరామంగా కొనసాగుతుంది. రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల ఆధ్వర్యంలో వెలుగోడు మండలం మాధవరం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన స్టీల్ ప్లేట్లను రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల ట్రెజరర్ బాలకృష్ణ, కార్యదర్శి ప్రసాద్ రెడ్డి సహాయ సహకారాలతో అందించడం జరిగిందని రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల అధ్యక్షులు దండే దస్తగిరి తెలిపారు. ఈ సందర్భంగా దండే దస్తగిరి మాట్లాడుతూ ఏ ప్రభుత్వ పాఠశాలకైన మధ్యాహ్న భోజనానికి సంబంధించి ప్లేట్లు అవసరమైతే తప్పకుండా రోటరీ చేయుత అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా బాలకృష్ణ, ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సహాయ సహకారాలు అందించడంలో రోటరీ క్లబ్ సభ్యులు ఎప్పుడూ ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో




భవనాసి లక్ష్మీనారాయణ, మామిడి మధుసూదన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా రూపకల్పనలో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు తాసిల్దార్లకు షో కాజ్ నోటీస్‌లు.

### -నంద్యాల పట్టణంలోని 29వ పోలింగ్ కేంద్ర బిఎల్ఓ సస్పెండ్.

### -జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 01:
ఓటర్ల జాబితాలో సవరణలు, నమోదుకు సంబంధించి విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఇద్దరు తాసిల్దార్లకు షో కాజ్ నోటీస్ లు జారీ చేశామని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాల, దొర్నిపాడు మండలాల్లో ఒకే ఇంట్లో 10 ఓట్లకు మించి ఉన్న కుటుంబాలలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల తొలగింపుకు తగు చర్యలు తీసుకోవడంలో అశ్రద్ధ వహించిన సంబంధిత నంద్యాల మండల తాసిల్దార్ శ్రీనివాసులు, ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు, దొర్నిపాడు మండల తాసిల్దార్ జయప్రసాద్ లకు సంజాయిషీ కోర్టు షోకజ్ నోటీసులు జారీ చేశామని కలెక్టర్ తెలిపారు. అలాగే నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో 29వ పోలింగ్ బిఎల్ఓ పెద్ద నాగమల్లేష్ ఒకే ఇంటి నెంబర్ లో 73 మంది ఓట్లు ఉన్న కారణంగా... సంబంధిత బిఎల్ఓ సరైన విచారణ జరుపకుండ నిధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# బడి ఈడు పిల్లలు ఖచ్చితంగా పాఠశాలల్లోనే ఉండాలి.

### -అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 01:
బడి ఈడు పిల్లలందరూ ఖచ్చితంగా పాఠశాలల్లోనే ఉండాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే, బాల కార్మికుల నిర్మూలనపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ బషీరున్నిసా బేగం, జిల్లా కోఆర్డినేటర్లు, వివిధ స్వచ్ఛంద సంస్థల ఎన్జీవోలు మరియు వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే పూర్తయిన నేపథ్యంలో... పాఠశాలల్లో చేరి పాఠశాలలకు గైరు హాజరైన పిల్లలందరినీ తిరిగి పాఠశాలల్లో చేర్పించడంపై ప్రత్యేక పోకస్ పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందుకోసం జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు, హెడ్మాస్టర్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు మరియు వాలంటీర్లు గ్రూపులుగా ఏర్పడి గుర్తించిన పిల్లలందరినీ తిరిగి పాఠశాలల్లో ఖచ్చితంగా చేర్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో మూడు బృందాలను ఏర్పాటు చేశామని... సంబంధిత బృందాలు గైర్హాజరైన పిల్లల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులను ప్రోత్సహించి పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సోమవారం నుండి జిల్లా అధికారుల బృందం మండలంలో పర్యటించి గైర్హాజరైన పిల్లలను పాఠశాలల్లో చేర్పించే విషయంపై పరిశీలిస్తారన్నారు. చిన్న పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని అలాంటి సంస్థలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు

# వందమంది ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ప్రోటీన్ ఫుడ్ కిట్స్ పంపిణీ చేసిన నంద్యాల రెడ్ క్రాస్.

కోడి కత్తి లాగే ఇది కూడా కొత్త రకం డ్రామా..!
ఆంధ్ర ప్రగతి కాకినాడ డిసెంబర్ 01:
కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ సర్పవరం జంక్షన్ లో బహిరంగ సభలో లోకేశ్ మాట్లాడారు. సీఎం జగన్ పై నిప్పులు చెరిగారు. చంద్రబాబు ని చూసినా, పవన్ ని చూసినా జగన్ కు భయమేస్తోందన్నారు. చివరికి చెల్లిని చూసినా, ప్రజలను చూసినా జగన్ కి భయం కలుగుతోందన్నారు. అందుకే పరదాలు కట్టుకుని వస్తారని విమర్శించారు లోకేవ్. కనీసం ఒక్క ఆరోపణను కూడా ఈ ప్రభుత్వం నిరూపించలేకపోయిందన్నారు.

జగన్.. వారానికి 2రోజులు సెలవు తీసుకునే వారు..
సైకో జగన్ పాదయాత్రలో వారానికి రెండు రోజులు సెలవు తీసుకునేవారని లోకేశ్ గుర్తు చేశారు. కానీ, యువగళం పాదయాత్రకి బ్రేకులు లేవు, సెలవులు లేవు, పండగలు లేవన్నారు. ఆఖరికి గొంతు బాగోకపోయినా యాత్ర ఆగదన్నారు. సాగనిస్తే ఇది పాదయాత్ర లేక పోతే శవయాత్ర అని కామెంట్ చేశారు. ఎప్పుడూ రాని కరవు ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ని ఇబ్బంది పెడుతోందని లోకేశ్ వాపోయారు. ఈ సీఎం.. రైతులను పెట్టించుకోరని ధ్వజమెత్తారు. మన పోలీసులను తెలంగాణకు పంపి గొడవలు పెడతారు, తెలంగాణ పోలీసులతో మన పోలీసులపై కేసులు పెట్టించారు, కోడికత్తి లాగానే ఇదీ కొత్త డ్రామా అని అనుమానం వ్యక్తం చేశారు లోకేశ్.

"ఉద్యోగాలు లేవని యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 6 నెలల్లో 20లక్షల ఉద్యోగాలిచ్చే బాధ్యత నేను తీసుకుంటాను. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలండర్ తీసుకొస్తాను. కాకినాడ, కాకినాడ రూరల్ అభివృధి కోసం ఆ రోజుల్లో 400 కోట్లు ఖర్చు పెట్టారు. కాకినాడ రూరల్ లో కలెక్షన్ కింగ్ కన్నబాబు పేరు.. కరప్షన్ కన్నా.. ఈ కరప్షన్ కన్నా వేధింపుల కారణంగా యువ డాక్టర్ కిరణ్ చనిపోయాడు. కాకినాడ రూరల్ లో ఎన్నో హామీలు ఇచ్చి ఒక్కటి కూడా చెయ్యలేదు. కాకినాడ సిటీ అభివృధి జరగలేదు. కానీ, ద్వారంపూడి కుటుంబం బాగుపడింది. ప్యారడైజ్ సిటీని డ్రగ్స్ సిటీగా మార్చేశారు. చంద్రశేఖర్ రెడ్డి పేరు దోపిడీ శేఖర్. చెయ్యని అవినీతి లేదు. జగన్ కి బినామీనే ఈ దోపిడీ శేఖర్" అంటూ నిప్పులు చెరిగారు లోకేశ్.

జగన్ మహాత్ముడైతే మనం ఒంటరిగా పోటీ చేయొచ్చు, రాబోయే 3నెలలు అత్యంత కీలకం- పవన్ కల్యాణ్



# డిసెంబర్ ఒకటి నుంచి సర్పంచ్‌ల రెండో దశ ఉద్యమం ప్రారంభం.

**బీసమస్యల సాధనకై ఐక్యంగా ఉద్యమించండి!**

**-సర్పంచులకు రాజేంద్రప్రసాద్ పిలుపు.**

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 01:
తిరుపతి పట్టణంలో హెూటల్ కోలా గ్రాండ్ కాన్ఫరెన్స్ హాల్లో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ మరియు ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలు జరిగినవి. ఈ సమావేశాలకు ఆం.ప్ర పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్ గారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించినారు. ఆం.ప్ర. సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు అధ్యక్షత వహించారు.

ఈ సమావేశాలలో రాజేంద్రప్రసాద్ ప్రసంగిస్తూ "రాష్ట్రంలోని 12918 గ్రామాలలో ఉన్న 3 కోట్ల 50 లక్షలమంది గ్రామీణ ప్రజలు ప్రస్తుతం త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు, శానిటేషన్ మొ,,లగు సౌకర్యాలు లేక, గ్రామాలలో అభివృద్ధి స్తంభించిపోయి తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని, గ్రామాల నుంచి పట్టణాలకు వలస వెళ్లిపోతున్నారని, ప్రస్తుతం రాష్ట్రంలో గ్రామాలు శిధిలమైపోయి, పల్లెలు కన్నీరు పెడుతున్నాయని, ఈ దుస్థితికి కారణం రాష్ట్ర ప్రభుత్వమేనని" రాజేంద్రప్రసాద్ విమర్శించారు. ఇంకా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ "రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా గ్రామపంచాయతీలకు, సర్పంచ్ లకు ఇవ్వవలసిన తన వంతు వాటా నిధులు ఇవ్వకపోగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సంఘం నిధులను సుమారు 8629 వేల కోట్ల రూపాయలను దొంగిలించి తన సొంత పథకాలకు వాడి వేసుకుందని, దీనితో నిధులు లేక సర్పంచులు గ్రామాలలో అభివృద్ధి పనులు చేయలేకపోతున్నారని, అంతేగాక గ్రామపంచాయతీలకు, సర్పంచులకు సమాంతరంగా పోటీగాసచివాలయ వ్యవస్థను, గ్రామ వాలంటీర్లను ప్రవేశపెట్టి ఉద్దేశపూర్వకంగా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసి, సర్పంచులను ఉత్సవ విగ్రహాలు లాగా మార్చి వేసిందని" రాజేంద్రప్రసాద్ తీవ్రంగా విమర్శించారు.

"అందుకే మన గ్రామాల ప్రజల అభివృద్ధి కోసం,నిధులు, విధులు, అధికారాల సాధన కోసం రాష్ట్రంలోని 12,918 మంది సర్పంచులు రాజకీయాలకతీతంగా ఏకమై, ఐక్యంగా, ఉమ్మడిగా 16 డిమాండ్ల సాధన కోసం ఉద్యమించాలని అందుకోసం 1 - 12 - 2023 నుంచి రాష్ట్రంలోని సర్పంచులందరూ రెండో దశ ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని రాష్ట్రంలోని అన్ని పార్టీల సర్పంచులకు పిలుపునిస్తున్నామని" రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు.సమావేశానికి అధ్యక్షత వహించిన సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు మాట్లాడుతూ "నిధులు




లేక గ్రామాలలో అభివృద్ధి పనులు చేయడం లేదని, ప్రజలకు త్రాగునీరు ఇవ్వడం లేదని, రోడ్లు వెయ్యడం లేదని,గ్రామీణ ప్రజలు మా సర్పంచ్లను తిడుతున్నారని,కానీ అందుకు బాధ్యులు మా సర్పంచులు కాదని,రాష్ట్ర ప్రభుత్వమే కారణమని ప్రజలు గుర్తించాలని లక్ష్మీ విజ్ఞప్తి చేసినారు. తమ 16 డిమాండ్లు మా సర్పంచ్ల వి కావని, అవి గ్రామీణ ప్రజల డిమాండ్లని, వాటి సాధన కోసం రాజీలేని పోరాటాలు చేస్తామని, అందుకోసం ఈరోజు, రేపు ఈ సమావేశాలలో సవివరంగా చర్చించుకొని, భవిష్యత్ కార్యాచరణ రూపొందించి, రేపు ప్రకటిస్తామని" శ్రీమతి లక్ష్మి ప్రకటించారు.

ఈ సమావేశానికి రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి %ూ్రా%. పంచాయతీ రాజ్ ఛాంబర్, ఏపీ ర్పంచుల సంఘాలకు చెందిన జిల్లా, రాష్ట్ర నాయకులు పెద్ద ఎత్తున హాజరై ప్రసంగించినారు.బి

# కోడి కత్తి లాగే ఇది కూడా కొత్త రకం డ్రామా..!

ఆఖరికి గొంతు బాగోకపోయినా యాత్ర ఆగదన్నారు. సాగనిస్తే ఇది పాదయాత్ర లేక పోతే శవయాత్ర అని కామెంట్ చేశారు. ఎప్పుడూ రాని కరవు ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ని ఇబ్బంది పెడుతోందని లోకేశ్ వాపోయారు. ఈ సీఎం.. రైతులను పెట్టించుకోరని ధ్వజమెత్తారు. మన పోలీసులను తెలంగాణకు పంపి గొడవలు పెడతారు, తెలంగాణ పోలీసులతో మన పోలీసులపై కేసులు పెట్టించారు, కోడికత్తి లాగానే ఇదీ కొత్త డ్రామా అని అనుమానం వ్యక్తం చేశారు లోకేశ్.

"ఉద్యోగాలు లేవని యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 6 నెలల్లో 20లక్షల ఉద్యోగాలిచ్చే బాధ్యత నేను తీసుకుంటాను. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలండర్ తీసుకొస్తాను. కాకినాడ, కాకినాడ రూరల్ అభివృద్ధి కోసం ఆ రోజుల్లో 400 కోట్లు ఖర్చు పెట్టారు. కాకినాడ రూరల్ లో కలెక్షన్ కింగ్ కన్నబాబు పేరు.. కరప్షన్ కన్నా.. ఈ కరప్షన్ కన్నా వేధింపుల కారణంగా యువ డాక్టర్ కిరణ్ చనిపోయాడు. కాకినాడ రూరల్ లో ఎన్నో హామీలు ఇచ్చి ఒక్కటి కూడా చెయ్యలేదు. కాకినాడ సిటీ అభివృధి జరగలేదు. కానీ, ద్వారంపూడి కుటుంబం బాగుపడింది. ప్యారడైజ్ సిటీని డ్రగ్స్ సిటీగా మార్చేశారు. చంద్రశేఖర్ రెడ్డి పేరు దోపిడీ శేఖర్. చెయ్యని అవినీతి లేదు. జగన్ కి బినామీనే ఈ దోపిడీ శేఖర్" అంటూ నిప్పులు చెరిగారు లోకేశ్.

జగన్ మహాత్ముడైతే మనం ఒంటరిగా పోటీ చేయొచ్చు, రాబోయే 3నెలలు అత్యంత కీలకం- పవన్ కల్యాణ్

# అలా కుదరదు..

## -జగన్ కు షాక్ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం..!

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 01: నాడు నేడు పథకంలో సర్వ శిక్షా అభియాన్ కింద కేంద్రం నుంచి ఎక్కువ నిధులు వస్తున్నాయి. కానీ ఈ పథకానికి ఎక్కువగా జగన్ మాత్రమే ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారు.ఆయుష్మాన్ భారత్ కు సంబంధించిన కొన్ని నిధులను ఆరోగ్య శ్రీకి వాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే నిధులు ఇస్తున్నట్లు చెప్పుకుంటున్న విధానంపై కేంద్రం ఏపీ సర్కారుపై గుర్రుగా ఉంది. ఇది వరకు కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులను ఒక్కో పథకంలోనివి మరో పథకంలోకి మార్పిడి చేసుకుని వాడుకునే వారు. అప్పుడు కేంద్రం నుంచి ఎక్కడా కూడా అలా ఎలా వాడారని అడిగిన సందర్భాలు కూడా తక్కువే.

దీంతో ఏ పథకాల్లో డబ్బులు తక్కువగా ఉంటే అందులోకి మరో పథకంలోని కేంద్రం నిధులను వాడుకుని పనులు చేయించుకునే వారు. లేదా రెగ్యులర్ అవసరాలకు వాడుకునేవారు. కానీ కేంద్రం మాత్రం ఇప్పుడు కండిషన్ పెట్టింది. కేంద్రం దేనికి ఏ పథకానికి ఇస్తుందో దానికే ఆ నిధులను వాడాలని ఆదేశించింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద వచ్చే ఇండ్లకు జగనన్న ఇండ్లు అని పెట్టుకున్నారు.

వైఎస్సార్ హాస్పిటల్ అని ఆయుష్మాన్ భారత్ కింద ఇచ్చే హాస్పిటల్ కు పేరు పెట్టాలనుకున్నారు. అయితే ఇలా కేంద్రం ఇచ్చే నిధులతో పెట్టుకునే వాటికి ఏపీలో జగన్ తన పథకాలుగా పేర్లు మార్చుకుంటున్న విధానంపై కేంద్రం సీరియస్ గా స్పందించింది. ఈ మేరకు రాష్ట్రాలకు కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్రం నోటీసులు పంపించింది.

హెల్త్ సెంటర్లకు సంబంధించి పేర్లు ఆయుష్మాన్ భారత్ మందిర్ అని పేరు రాయాలని, ట్యాగ్ లైన్ ఆరోగ్యమే మహాభాగ్యం అని పెట్టాలని సూచించారు. అయితే దీన్ని ఎంత మేరకు ఏపీలో పెడతారో చూడాలి. ఎక్కడెక్కడ పేర్లు మార్చలేదో.. మార్చిన తర్వాత కూడా వాటిని తీసేసి మళ్లీ వైఎస్సాఆర్



ఆసుపత్రి అని మార్చుకున్నారో వాటిని గమనించాల్సిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం దీనిపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి.

# నాగలాపురం పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ

నాగలాపురం
వృద్ధులు, మహిళలు ఫిర్యాదు దారులకు పోలీస్ స్టేషన్ అండగా నిలవాలి.ఫిర్యాదు దారులతో ఆత్మీయంగా, హుందాగా మాట్లాడి, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి, సమస్యలను పరిష్కరించాలి.హైవే రహదారిపై నిరంతర నిఘా ఉంచి పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలి.నాటు సారా కు సంబంధించిన గ్రామాలలో నిరంతరం ఆకస్మిక తనిఖీలు, కార్డెన్ అండ్ సెర్చ్, నాకాబంది నిర్వహించాలి.జిల్లా ఎస్పీ శ్రీ పి. పరమేశ్వర రెడ్డి ఐపీఎస్.వార్షిక తనిఖీలలో భాగంగా ఈ రోజు జిల్లా ఎస్పి శ్రీ పి. పరమేశ్వర రెడ్డి ఐపీఎస్., తిరుపతి జిల్లా లోని నాగలాపురం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి ఎస్.హెచ్.ఓ. పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క పనితీరును సమీక్షించి జనరల్ డైరీ, కేసు డైరీ, కోర్టు క్యాలెండర్ వంటి పలు రికార్డులను తనిఖీ చేసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి పోలీస్ స్టేషన్, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ స్టేషన్ నందు ధీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసులను సకాలంలో దర్యాప్తు పూర్తి చేసి బాధితులకి సరైన న్యాయం చేసి, సైబర్ నేరాల పట్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి త్వరిత గతిన పూర్తి చేయాలనీ మహిళా సంబంధిత నేరాల పట్ల వెంటనే స్పందించి న్యాయం చేయాలన్నారు.నాగలాపురం శ్రీ వేదనారాయణ స్వామి దర్శనార్థం నిత్యం భక్తులు ఇక్కడికి వస్తుంటారు. కావున హైవే రహదారుల యందు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రత్యేక కార్యచరణ చేపట్టి, ప్రమాదకరమైన మలుపులు, రోడ్ క్రాసింగ్ లను గుర్తించి అక్కడ సూచిక బోర్డులు, బారికేడ్లను, స్టాపర్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా అరికట్టి, ప్రజలకు మెరుగైన సేవలు



అందించాలి.తరచుగా రహదారుల యందు వాహనాల తనిఖీలను నిర్వహించి, ఎర్ర చందనం, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికడుతూ, నేరాలు జరగకుండా నివారించాలన్నారు.నాటు సారా తయారీకి సంబంధపడిన గ్రామాలలో నిరంతరం ఆకస్మిక తనిఖీలు, కార్డెన్ అండ్ సెర్చ్, నాకాబంది నిర్వహించాలి.

# గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించడమేలక్ష్యం.

ప్రజల్లో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం మరియు యువత ప్రతిభను గుర్తించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత ప్రోత్సహించేందుకు సిద్ధం చేసిన వేదికే 'ఆడుదాం ఆంధ్రా' అని పేర్కొన్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం కింద రాష్ట్ర వ్యాప్తంగా 51 రోజుల్లో 3 లక్షల మ్యాచ్ లు, అంటే 15,004 గ్రామ,వార్డు సచివాలయాల్లో 1.5 లక్షల మ్యాచ్ లు, 680 మండలాల్లో 1.42 లక్షల మ్యాచ్ లు, 175 నియోజకవర్గాల్లో 5,250 మ్యాచ్ లు, 26 జిల్లాల్లో 312 మ్యాచ్ లు, రాష్ట్రస్థాయిలో 250 మ్యాచ్ లు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.


క్రీడల్లో ఆడపిల్లలు ఆడుపులులుగా మారేలా "ఆడుదాం ఆంధ్రా"ను సద్వినియోగం చేసుకువాలి: మంత్రి రోజా"క్రీడా మంత్రిగా నా జీవితంలో ఇదొక సంతోషకరమైన రోజు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఏ సీఎం ఆడుదాం ఆంధ్రా వంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టలేదు. క్రీడల పట్ల ఆసక్తి,యువత పై నమ్మకం ఉన్న వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి .చరిత్రలో కనీవినీ ఎరుగని కార్యక్రమం ఇది. సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆలోచనలను కార్యరూపం దాల్చడంలో మేం అదృష్టవంతులం. 72 గంటల్లో 5 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఇంతమంచి అవకాశం మళ్లీ వస్తుందో లేదో ...ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి. కోటి మంది వరకూ రిజిస్ట్రేషన్స్ చేసుకుంటారని భావిస్తున్నాం. ఏపీని ఆటల ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలనేదే జగన్ మోహన్ రెడ్డి లక్ష్యం. ఆడపిల్లలు కూడా ఉత్సాహంగా పాల్గొనాలి" అని మంత్రి రోజా పిలుపునిచ్చారు.

గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయిలో 51 రోజుల పాటు క్రీడా సంబరం సాగనుందని మంత్రి రోజా పేర్కొన్నారు. ఈ టెక్నాలజీ యుగంలో 15 ఏళ్లు నిండిన యువతను క్రీడల్లో ప్రోత్సహించాలనే వారి ఆరోగ్యాన్ని పరిరక్షించాలనే ఉద్దేశంతోనే ముందుకు సాగుతున్నమని, యువత క్రీడల ప్రాముఖ్యతను తెలుసుకోవాలనేదే ప్రభుత్వం ప్రధానలక్ష్యమని అన్నారు. డిసెంబర్ 15 నుంచి ఫిబ్రవరి 3 వరకూ టోర్నమెంట్ జరగుతాయని తెలిపారు.మొత్తం 5 క్రీడాంశాల్లో క్రికెట్,వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ డబుల్స్ క్రీడల్లో పోటీలు జరుగుతాయన వెల్లడించారు. ఏ రాష్ట్రంలోనూ ఎవరూ చేయలేనంతగా సీఎం జగన్ పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్రస్థాయిలో క్రీడలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. రెండేళ్లు కోవిడ్ కారణంగా ఎంతో నష్టపోయామని అయినా చంద్రబాబులాగా భయపడి జగన్ మోహన్ రెడ్డి పారిపోలేదని ప్రతి ఒక్కరికి అన్ని విధాలా న్యాయం చేస్తున్నారని అన్నారు. సంక్షేమంతో పాటు అన్నీ అందరికీ అందేలా చేస్తున్న ఒకే ఒక్కరు జగన్ అని ఉద్ఘాటించారు.

రాజకీయ నాయకులు ఎన్నికలప్పుడే వస్తారనే అభిప్రాయం ప్రజల్లో ఉండేదని, కానీ సీఎం జగన్ ఏపీలో ఒక ట్రెండ్ ను సృష్టించారని శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన దగ్గర్నుంచి ప్రతీ నాయకుడిని నిత్యం జనాల్లో ఉండేలా చూశారని చెప్పారు. ఆడుదాం ఆంధ్రా రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద క్రీడా సంభరమని ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మొట్టమొదటి సారి ఈ ముందడుగు వేసింది జగన్ మాత్రమే స్పష్టం చేశారు. గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సుమారు కోటి మంది రిజిస్ట్రేషన్స్ చేసుకుంటారని అంచనా వేస్తున్నామనిచెప్పారు. ఆడుదాం ఆంధ్రాను యువత వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు

# ఎలుగుబంటి కోసం ఫారెస్ట్ అధికారుల అన్వేషణ.

ఆంధ్ర ప్రగతి మహానంది డిసెంబర్ 1: మహానంది ఫారెస్ట్ అధికారులు ఎలుగుబంటి సంచారం కోసం అన్వేషణ ప్రారంభించారు. గత కొన్ని నెలల నుంచి మహానంది పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్న ఎలుగుబంటి మహానంది ఈశ్వర్ నగర్ వెనక ఉన్న అరటి తోటల్లో సంచరిస్తున్న సమాచారం మేరకు అటవీ శాఖ



రేంజర్ దినేష్ రెడ్డి ఆధ్వర్యంలో డిఆర్ఓ హైమావతి అటవీ శాఖ సిబ్బంది ప్రతాప్ వెలుగుబంటి కు సంబంధించిన పాదముద్రలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. త్వరలో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు దీనిని బందించి సుదూర ప్రాంతంలోని అటవీ ప్రాంతంలో వదిలే అవకాశం ఉన్నట్లు సమాచారం. గత రెండు నెలల క్రితం మహానంది, సమీపంలోని చుట్టుపక్కల ప్రాంతాల్లో సంచరిస్తున్న ఎలుగుబంటిను బంధించి సుదూర అటవీ ప్రాంతంలో వదిలిపెట్టడం జరిగింది. మరల మరో ఎలుగుబంటు లేదా అదే మహానంది చుట్టుపక్కల ప్రాంతాల్లో సంచరిస్తున్న సమాచారం మేరకు అటవీశాఖ నిఘా ముమ్మరం చేసి బంధించడానికి ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తుంది.

# సంక్షేమం-అభివృద్ధి సమపాళ్లలో అమలు చేయగల సత్తా చంద్రబాబుకే ఉంది

## - ఎన్.ఎమ్.డి ఫరూక్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 01:
రాష్ట్ర సంపద పెంచడం, అభివృద్ధి చేయడం తెలుగుదేశంపార్టీకి తెలుసునని సంక్షేమం- అభివృద్ధి సమపాళ్లలో అమలు చేసి పేదల్ని ధనికులుగా చేయగల సత్తా ఒక్క నారా చంద్రబాబు నాయుడికి మాత్రమే ఉందని తెలుగుదేశం పార్టీ నంద్యాల ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా బాబు ష్యూరిటీ భవిష్యత్తు కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నంద్యాల పట్టణంలోని 6వ వార్డులో వార్డు ఇంచార్జ్ పల్లె వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో విత్తనాభివృద్ధి శాఖ మాజీ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి.జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ మనియర్ ఖలీల్ తో కలిసి ఆయన ఇంటి ఇంటికి పర్యటించి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చేసే సంక్షేమానికి సంభందించిన ష్యూరిటీ బాండ్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ నంద్యాలలో తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్దే తప్ప ఈ వైసీపీ పాలనలో ఒక్కశాతం కూడా పనులు ముందుకు సాగ లేదని, చంద్రబాబునాయుడు అనుభవమున్న వ్యక్తి, పవన్ కళ్యాణ్ నిబద్ధత కలిగిన వ్యక్తి వీరిరువురి కలయిక రానున్న రోజులలో ప్రజలకు మేలు చేయబోతుందని, జనసేన, తెలుగుదేశం కలయికతో వైసీపీ పార్టీ నేతలకు గుండెల్లో దడ మొదలయ్యింది వారు అన్నారు.

నవరత్నాలపై జగన్ రెడ్డి చెప్పిన గొప్పలన్నీ ఆచరణలో నీటి మూటలుగా మిగిలిపోయాయని, జాబ్ క్యాలండర్ అని చెప్పి యువతను మోసం చేశారని, వారంలో సీపీఎస్ రద్దని జిపిఎస్ తీసుకువచ్చారు. చివరకు నిరుద్యోగులను మోసం చేశారని ఆయన మండిపడ్డారు.